విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

రూ.80 లక్షలతో రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-దుగ్గిరాల : ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పాటుగా అభివృద్ధి బాటలో సీసీ రోడ్లు వేస్తారని ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాలలో వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో రూ.80 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి నిధులతో దళితవాడలో అలినగర్ మొత్తం 7 రోడ్లకు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ దానబోయిన సంతోష రూపావాణి, జడ్పీటీసీ సభ్యులు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, పార్టీ నాయకులు దాసరి వీరయ్య వెంకటేశ్వరరావు, కంభంపాటి క్రాంతికుమార్, షేక్ బాజీ, జంపాల శివ, పి.జున్ను ఖాన్, తోడేటి జాన్సన్, నూతక్కి కోటేశ్వరరావు, ఆత్మకూరు నాగేశ్వరరావు, ఉన్నం బుజ్జిబాబు, బాణావతి వెంకటేశ్వర నాయక్, శ్రీనివాసరావు, దేవరపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల వారోత్సవాలు

విశాలాంధ్ర-పొన్నూరు : దండ మూడి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాలల హక్కుల వారోత్సవాలు జరిగాయి. పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల పాల్గొని మాట్లాడుతూ స్త్రీలు, కిషోరి బాలికలు సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను గమనించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళా రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పౌష్టికాహారంతో పాటు పరిశు భ్రతను పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల వారోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. సెక్టార్ సూపర్‌వైజర్ శేషమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు పీడీ విజయలక్ష్మీతో పాటు ఆరెమండ, గాయంవారిపాలెం గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ, బీసీ కుల జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో వివిధ బీసీ కుల సంఘ నాయకులు, బీసీ ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకి మార్కెట్ సెంటర్‌లోని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర్ రావు, ముప్పాన వెంకటేశ్వర్లు, కొల్లూరి హనుమంతరావు, పారెపల్లి మహేష్, నక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు జీబీసీ రోడ్డు గొళ్ళ మూడి పాడు అడ్డరోడ్డు వద్ద బ్రాహ్మణ కోడూరుకు చెందిన సౌపాటి నాగయ్య అక్రమ మద్యం తరలిస్తున్నాడన్న సమాచారంతో పొన్నూరు రూరల్ ఎస్సై భార్గవ్ సిబ్బందితో వెళ్లి నాగయ్యను అదు పులోకి తీసుకొని 29 క్వాటర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమెదు చేశారు. చట్ట వ్యతిరేకంగా ఎవరైనా మద్యం కలిగి ఉన్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై భార్గవ్ హెచ్చరించారు.

ఘనంగా నూతన చర్చి ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : బ్రాహ్మనం దపురంలో నూతనంగా నిర్మించిన చర్చ్ ప్రారంభ వేడుకల్లో వైసీపీ నియోజకవర్గ నాయకులు దొంతి రెడ్డి వేమారెడ్డి పాల్గొన్నారు. స్థాని కులు, చర్చ్ పాస్టర్స్, నిర్వాహకు లతో కలసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని, నూతన చర్చ్ నిర్మించిన సంఘస్తులకు అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా దొంతి రెడ్డి వేమారెడ్డిని స్థానిక మాజీ కౌన్సిలర్ దర్శి విజయశ్రీ, రమేష్ దంపతులు సత్కరించారు. నూతన చర్చ్ ప్రారంభోత్సవ వేడుకల్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రామకృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ దర్శి విజయశ్రీ, వైసీపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రంగోలి మెహంది పోటీలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: శాఖా గంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రంగోలి, మెహంది పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి పి.శిరీష శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐసిడియస్ సూపర్‌వైజర్లు హేమలత, ఆనందకుమారి, నిర్మల పాల్గొని మాజీ ప్రధాని ఇందిరాగాంధి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల పోటీలను తిలకించి గ్రంథాలయ పుస్తకాల ఉపయోగాల గురించి తెలియ జేశారని శిరీష చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది, జేమ్స్, సైదా, కృష్ణమూర్తి, సాయి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళా సాధికారిత: సరిత

విశాలాంధ్ర-గుంటూరు : విద్యతోనే మహిళా సాధికా రిత సాధ్యమని సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న అరాచకాలను ఎలా ఎదుర్కొవాలో విద్యార్థులకు వివరించారు. దిశ చట్టం, మహిళా సాధికారతపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెహిందీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహకార సంస్థ చైర్మన్ పఠాన్ ముంతాజ్ బేగం, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ జి.ఝాన్సీ, మిర్చి యార్డు డైరెక్టర్ దర్శనపు జయకుమారి, నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల, 34వ వార్డు కార్పొరేటర్ బూసి రాజ్యలత, 52వ వార్డు కార్పొరేటర్ మల్లిబోయిన శ్రీవల్లి, 49వ వార్డు కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి, జాతీయ మానవ హక్కుల కమీషన్ అధ్యక్షులు బొడ్డపాటి దాసు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెదకాకాని : భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలు రాజ మండ్రిలో జరుగుతున్న సందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ శనివారం పెదకాకానిలో జరిగింది. సీపీఐ గ్రామ కార్యదర్శి పాటి బండ్ల దేవిడ్‌రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి మాట్లాడుతూ 7వ జాతీయ భవన నిర్మాణ కార్మిక సంఘం రాజమండ్రిలో ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరుగుతున్నాయని, రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులందరూ 26వ తేదీన జరిగే కార్మిక ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ మాట్లా డుతూ 26న మధ్యాహ్నం రెండు గంటలకు రాజ మండ్రిలోని మున్సిపల్ స్టేడియం నుంచి కార్మికుల ర్యాలీ బయలుదేరుతుందని, కంబాల చెరువు సెంటర్ వరకు కొనసాగించి మూడు గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. ఈ సభకు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపాక మధు స్వాగతం పలుకుతారని, సభ అధ్యక్షులుగా ఏఐసీబీసీ డబ్ల్యూ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ విజయన్ కురిసేరి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జాతీయ కార్య దర్శి వహీదా ప్రవీణ్ పాల్గొంటారన్నారు. ఉపన్యాస కులుగా ఏఐసీబీసీడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి కె.రవి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, ఏఐసీబీసీడబ్ల్యూ జాతీయ ఉపాధ్యక్షులు ఉజ్జిని రత్నా కర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీం ద్రనాథ్, ఏఐసీబీసీడబ్ల్యూ జాతీయ కార్యదర్శులు ఎస్.వెంకటసుబ్బయ్య, ఎం.ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కేవీవీ కొండలరావు, ఏఐబీఓసీడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి పడాల వెంకటరమణ, బీఓసీడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీఎస్ నారాయణ, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు, జీఓసీడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు నాళం వెంకటేశ్వరరావు, రాజమండ్రి సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్, బీఓసీడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి పందెల్ల భానుప్రసాద్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం 27, 28 తేదీలలో మహాసభలు జరుపుకుని జాతీయ స్థాయి నాయకత్వాన్ని ఎన్నుకుని సంక్షేమ బోర్డు కాపాడుకోవదానికి ఈ జాతీయ మహాసభలలో పాల్గొని విజయవంతం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్లు తెరిపించేందుకు కార్మికుల సత్తా చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రావుల అంజిబాబు, నూతలపాటి వెంకటేశ్వర్లు, మున్నా, మరియదాసు, రామిశెట్టి శ్రీనివాసరావు, గోపి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రజల్లో భాగం కాదా..?

జోసెఫ్ సుధీర్‌బాబు

విశాలాంధ్ర-గుంటూరు : ఉద్యోగ, ఉపాధ్యా యులు ప్రజలలో భాగం కాదన్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎస్టీయూ రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు అన్నారు. ఎస్టీయూ గుంటూరు ప్రాంతీయ సమా వేశం స్థానిక ఎస్టీయూ భవన్‌లో ఏరియా కార్యదర్శి కొరివి అనిల్ కుమార్ అధ్యక్షతన శనివారం జరి గింది. ముఖ్యఅతిథిగా హాజరైన సుధీర్ బాబు మాట్లా డుతూ ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ తీర్చలేని కోరికా... ఉద్యోగులకు 11వ పీఆర్సీకి సంబంధిం చిన పెండింగ్ డీఏ బకాయిలు చెల్లించండి అని కోరడం తీర్చలేని కోరికా... అంటూ ప్రశ్నించారు. పీఆర్సీ ఏరియర్స్‌ను ఉద్యోగి రిటైర్‌మెంట్ అయిన తరువాత కాకుండా సర్వీస్‌లో ఉండగానే కనీసం వాయిదాలుగా అయినా ఇవ్వమని అడగటం, 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సీపీఎస్ ఉద్యోగుల నెలవారీ కాంట్రిబ్యూషన్(20 శాతం) బకాయిలను ఎన్ఎస్‌డీఎల్‌కు జమ చేయమని కోరడం, సంవ త్సరంపైగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు క్లియర్ చేయమనటం, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ బిల్లులు క్లియర్ చేయమనడం, పెరిగిన ధరల సూచిక అను గుణంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలను విడుదల చేయ మనటం తీర్చలేని కోరికలా...? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యా య, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగా అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 7న గుం టూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపా ధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్య క్షులు డి.పెదబాబు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, రాష్ట్ర మహిళా కన్వీనర్ సిహెచ్ ఉమా, హెడ్ క్వార్టర్ కన్వీనర్ వై.శ్యాంబాబు, జిల్లా ఆర్థిక కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యాయవాణి కన్వీనర్ షేక్ బాజీ, రాష్ట్ర కౌన్సిలర్లు డీఏ జోసెఫ్, ఎం.సుబ్బా రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, వెంక టరమణ, గుంటూరు ఏరియా పరిధిలోని వివిధ మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నా రాజకీయ వారసురాలు నూరి ఫాతిమా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు : 2024 ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన రాజకీయ వారసురా లుగా నూరి ఫాతిమాను బరిలో దింపనున్న ట్లు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులకు ఈ విషయాన్ని తెలి యజేశారు. నియోజకవర్గ ప్రజల నుంచి పూర్తి అండ ఉందని, అలాగే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ ఆశీస్సులు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తన రాజకీయ జీవితానికి అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు తన కుమార్తెకు కూడా మంచి రాజకీయ భవిష్యత్ ఇవ్వాలని కోరారు. నూరి ఫాతిమా మాట్లాడుతూ వచ్చే 20 ఏళ్ల వరకు సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల నాటికి టీడీపీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.

అధికారమడిగే హక్కు చంద్రబాబుకు లేదు..

ప్రజాస్వామ్యంలో విలువలు కోల్పోయి మాట్లాడుతున్న వారికి అధికారమడిగే హక్కు లేదని, తన ఉనికిని కాపాడుకోవడానికి ఊరేగింపు మాదిరిగా చంద్రబాబు తిరుగు తున్నారని ఎమ్మెల్యే ముస్తఫా అన్నారు. చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతు న్నారని, కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్ షోలో అక్కడి స్థానికులు న్యాయ రాజధానికి మద్దతు తెలుపమనగా అసభ్య పదజాలంతో విరుచుకు పడటం సబబు కాదన్నారు. 40 ఏళ్ల అనుభవమంటూ పదేపదే చెబుతూ మోసపూరిత మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని రోడ్ షోలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

విద్యతోనే మహిళా సాధికారిత: సరిత

విశాలాంధ్ర-గుంటూరు : విద మహిళా సాధికారిత సాధ్యమని సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత అన్నా రు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న అరాచకాలను ఎలా ఎదుర్కొవాలో విద్యార్థులకు వివరించారు. దిశ చట్టం, మహిళా సాధికారతపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెహిందీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహకార సంస్థ చైర్మన్ పఠాన్ ముంతాజ్ బేగం, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ జి.ఝాన్సీ, మిర్చి యార్డు డైరెక్టర్ దర్శనపు జయకుమారి, నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల, 34వ వార్డు కార్పొరేటర్ బూసి రాజ్యలత, 52వ వార్డు కార్పొరేటర్ మల్లిబోయిన శ్రీవల్లి, 49వ వార్డు కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి, జాతీయ మానవ హక్కుల కమీషన్ అధ్యక్షులు బొడ్డపాటి దాసు తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు ఇందిరాగాంధీ కృషి

విశాలాంధ్ర-గుంటూరు : దేశంలో పేదరిక నిర్మూలనకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తా న్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అన్నారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజంలో స్త్రీ సాధికారత అనే అంశంపై ఆశా వర్కర్ సాంబ్రాజ్యంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఉస్మాన్, కొరివి వినయ్‌కుమార్, షేక్ నజ్మా, అంబటి రత్తయ్య, షేక్ కరీం, మల్లెల మోషే, చుక్కా చంద్రపాల్, పలగాణి శివ రామకృష్ణప్రసాద్, బోడపాటి శ్రీను, షేక్ రెహమాన్, బాబు రావు, కిషోర్, సుధీర్, చిన్నా, పరిశుద్ధరావు, గోల్డ్ జాని, ఎస్.హద్దు, షేక్ ఇస్మాయిల్, బాబు, గద్దం పాల్ విజయ్ కుమార్, షేక్ నాగూల్ మీరా, తవిడిశెట్టి మోహన్ రావు, బొట్ల బ్రహ్మయ్య, గోళ్ళ విజయ్, ఆళ్ళ దాస్, పిల్లి శ్రీను పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాల పరిశీలన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని అమీనా బాదు గ్రామంలో నిర్మించిన జగనన్న గృహ నిర్మాణా లను శనివారం గృహ నిర్మాణ శాఖకు సంబంధిం చిన రాష్ట్ర, జిల్లా ఉన్నాతాధికారులు పరిశీలించినట్లు ఎంపీడీఓ దాసరి అనురాధ తెలిపారు. హౌసింగ్ డేగా గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులు 1, 2. లేఅవుట్లను పరిశీలించినట్లు ఎంపిడివో చెప్పారు. తహశీల్దార్ పద్మనాభుడు, ఎంపిడివో, హౌసింగ్ ఎఈ శ్రీనివాస్, పి.ఆర్. ఎఈ పెరికల జోజిప్ప, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎఈ వెంకటేశ్వరరావు, ఎపిఓ ప్రభాకర్, ఎపిఎం సుజాత పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి పుస్తక పఠనాన్ని అల వర్చుకోవాలని, మానసిక ఉల్లా సం, మేధోశక్తి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయులు గేరా మోహన రావు తెలిపారు. కాకుమాను మండల పరిధి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(చర్చ్ కాంపౌండ్) అప్పాపురంలో పాఠ శాల గ్రంథాలయంలోని పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పుస్తకాలు తండ్రివలె ఆదేశిస్తాయని, తల్లివలే లాలిస్తాయని, గురువు వలే బోధిస్తా యని, మిత్రుని వలె ఆదుకుంటాయని తెలిపారు. గ్రంథాలయాలు గురువులకు బోధనలో, విద్యార్థులకు మెరుగైన అభ్యసనలో తోడ్పడతాయని, మంచి అలవాట్లను పెంచుతాయని తెలిపారు. ఉపాధ్యాయిని మహమ్మద్ షహనాజ్ బేగం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అత్యాధునిక పద్ధతిలో పసరుతిత్తి పేగులో రాయి తొలగింపు

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో తొలిసారిగా అత్యాధునిక వైద్య పద్ధతిలో పసరుతిత్తి పేగులో రాయి ఇరుక్కుపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడినట్లు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ షేక్ నాగూర్‌బాషా చెప్పారు. శనివారం గుంటూరు ఓల్డ్‌క్లబ్ రోడ్డు లోని కేర్‌వెల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో జరి గిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండ లం గుండాలపాడుకు చెందిన షేక్ మహబూబీ ఏడాది కాలంగా కామెర్ల వ్యాధితో బాధపడుతోందని, దీంతో పాటు పసరుతిత్తి పేగులో మూడు సెంటీ మీటర్ల సైజులో రాయి ఇరుక్కుపోయిందని, తద్వారా విపరీతమైన నొప్పులు, ఊపిరి ఆడకపోవడం వంటి ఆరోగ్య సమస్యలతో మహబూబి బాధపడుతు న్నట్లు చెప్పారు. గ్యాస్ట్రబుల్ ఉన్నట్లు భావించి మందులు వాడుతూ కాలం వెళ్లదీసిందని, వారం రోజుల కిందట వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి పసరుతిత్తి పేగులో పెద్ద సైజు రాయి ఉన్నట్లు గుర్తించామని డాక్టర్ నాగూర్‌బాషా చెప్పా రు. సాధారణంగా ఒక సెంటీమీటరు నుంచి 1.5 సెంటీమీటర్లు రాళ్లు ఉంటాయని, వాటిని ఎండో స్కోపి ద్వారా తొలగిస్తారన్నారు. సాధారణ సైజు కంటే రెండింతలు ఎక్కువ సైజులో రాయి ఉండటంతో ఆపరేషన్ చేసినట్లు తెలి పారు. శు క్రవారం కొలంజోస్కోపీ స్పైగ్లాస్ అనే నూతన వైద్య పరికరం ద్వారా సుమారు రెండు గంటల సేపు స్పైగ్లాస్ లితోట్రిప్సి శస్త్రచికిత్స చేసి పసరుతిత్తి లోపల ఉన్న రాయిని బ్లాస్ట్ చేశామన్నారు. ఆంధ్రప్ర దేశ్‌లో మొట్టమొదటిసారిగా ఇలాంటి ఆధునిక వైద్య పరికరాన్ని తమ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసు కొచ్చి సుమారు రూ.3 లక్షలు ఖరీదు చేసే ఆపరేష న్‌ను రోగికి పూర్తిగా ఉచితంగా చేశామన్నారు. సకాలంలో రాయి తొలగించని పక్షంలో రోగి ప్రాణా లు పోయే ప్రమాదం ఉందన్నారు. కొలెస్ట్రాల్ ఎక్కు వగా ఉండటం, నీరు తక్కువగా తాగడం, షుగర్ ఎక్కువగా ఉండటం, అకస్మాత్తుగా బరువు తగ్గడం వల్ల ఇలాంటి రాళ్లు ఏర్పడతాయన్నారు. ఆధునిక వైద్య పద్ధతిలో ఆపరేషన్ చేయడం ద్వారా కేవలం 24 గంటల్లోనే రోగిని డిశ్చార్జి చేస్తున్నామన్నారు.

పోలీస్ ఔట్‌పోస్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : నగరం పాలెం పోలీస్‌స్టేషన్ పరిధి చుట్టు గుంట సెంటర్‌లో నూతనంగా నగరంపాలెం ఔట్‌పోస్ట్ పోలీస్‌స్టేషన్ ను గుంటూరు ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు వలన చుట్టుగుంట పరిసర ప్రాంతాలు, కొండా వెంకటప్పయ్య కాలనీ, శ్రీనివాసరావు పేట తదితర ప్రాంతాల్లో డ్యూటీ చూస్తున్న సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు జరుగ కుండా తక్షణమే చర్యలు తీసుకునే విధంగా అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వారి సమస్యలు తెలియజేయడానికి, సత్వరమే చర్యలు తీసుకోవడానికి, వారి సమస్యలు రిపోర్ట్ చేయడానికి చేరువగా ఈ పోలీస్ ఔట్‌పోస్ట్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీని వాసరావు, వెస్ట్ ఇన్‌చార్జ్ డీఎస్పీ శ్రీనివాసరావు, పట్టాభిపురం సీఐ రాజశేఖ రరెడ్డి, అరండల్‌పేట సీఐ రామనాయక్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరసింహరావు, ట్రాఫిక్ సీఐ శేషగిరిరావు, ఆర్ఐ రాజారావు, థామస్ రెడ్డి పాల్గొన్నారు.

26న సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఈ నెల 26వ తేదిన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతనలో సర్వ సభ్య సమావేశం జరుగ నున్నట్లు ఎంపిడివో దాసరి అనురాధ శనివారం తెలిపారు. మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో సమీక్షస్తారన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు అనుమతించిన ఇతర అంశాలపై సమీక్ష జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఎంపిడివో విజ్ఞప్తి చేశారు.

నల్ల తామర పురుగుపై అవగాహన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: నల్ల తామర పురుగును ఆశించు పంటలను రైతు గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవా లని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుజాత రైతులకు సూచించారు. మండల వ్యవసాయాధికారి రమణకుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఫిరం గిపురం రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొదటిగా మిరప పంటను ఆశిస్తున్న నల్ల తామర పురుగు యాజమాన్య పద్ధతు గురించి వివరించారు. నల్ల తామర పురుగు ఆశించు పంటలు మామిడి, మునగ, టొమాటో, చిక్కుడు ,దొండ, బంతి, దోస, ధనియాలు, వాము, కాకర, పుచ్చ, బొప్పాయి, మినుము, ప్రత్తి పంటలని గుర్తు చేశారు. అదేవిధంగా నల్ల తామర పురుగుకు ఆశ్రయం కల్పించే కలుపు మొక్కలు పిచ్చిదోస, తోటకూర, లింగమిరప, చామంతి, గడ్డి చామంతి గడ్డి జాతి మొక్కలు గురించి తెలియజేస్తూ తామర పురుగు జీవిత చక్రం గురించి వాటి నష్టాలు గురించి అవగాహన కల్పించారు. వాటి నియంత్రణ, రసాయన పద్ధతులు గురించి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం, విఎఎలు, విహెచ్ఎలు, ఎంపిఈవోలు పాల్గొన్నారు.

ప్రతి మహిళా ఝాన్సీ లక్ష్మీబాయి కావాలి

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి రాష్ట్రంలో బ్రిటీష్ పాలనను మించి నియంత పాలన సాగుతోందని, వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతీ మహిళా ఒక ఝాన్సీ లక్ష్మీ భాయి కావాల్సిన చారిత్రక అవసరం ఉందని జనసేన పార్టీ గుంటూరు అర్బన్ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. తొలి స్వతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీ భాయి జయంతిని జనసేన పార్టీ నగర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి కొండూరు కిషోర్ అధ్యక్షత వహించారు. అనంతరం వీర మహిళలను, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మీ దుర్గ, అనసూయ, సోమి శంకరరావు, ఉప్పు వెంకట రత్తయ్య, ఆళ్ళ హరి, చింతా రేణుకా రాజు, సూరిశెట్టి ఉదయ్, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదల చెంతకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-మంగళగిరి: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడంజరిగిందని నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని చిన కాకానిలో సుమారు రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. డిసెంబరు నెలలో ప్రారంభోత్సవం చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, పాత గుంటూరు, బాలాజీ నగర్ 9వ లైను, డోరు నెం.16-31-58/3 రు కాపురస్తులు లేటు రాగం వీర రాఘవయ్య గారి కుమారుడు రాగం శ్రీనివాసరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు డి.నెం.688, 680 నందలి 101 చదరపు గజముల స్థలము కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.23-02-2013న అయన తండ్రిగారైన రాగం వీర రాఘవయ్య గారి నుండి వీలునామా నెం.55/బుక్3/2013 రుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిస్టరు కాబడినది. అనంతరం ది.18-10-2016న రాగం వీర రాఘవయ్య గారు మరణించినారు. కావున వీలునామాలోని అంశముల ప్రకారం సదరాస్తికి నా క్లయింటు మాత్రమే హక్కుదారునైయున్నారు. నా క్లయింటు పేరిటకు వ్రాయబడిన వీలునామా నెం.55/బుక్3/2013 మరియు నా క్లయింటు తండ్రి పేరిటకు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.5993/2005 రెండూ ఒరిజినల్ దస్తావేజులు నా వద్దే కలవు.

కాని, అంతకుముందు లింకు దస్తావేజులు అయిన ద.నెం.5033/2003 మరియు ద.నెం.3533/1997 ఒరిజినల్స్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.04-10-2022న నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి బస్టాండ్ సెంటర్‌లో గల ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం బైకుపై వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినా, సదరు ఆస్తిపై విషయమై గానీ మరియు లింకు దస్తావేజుల విషయమై గానీ ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

ఇట్లు : సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కొత్తపేట, గుంటూరు. సెల్ : 93941 55522

భవిష్యత్‌లో డ్రోన్లతోనే వ్యవసాయం

విశాలాంధ్ర-గుంటూరు : భవిష్యత్‌లో రైతులందరూ డ్రోన్లతోనే వ్యవసాయం చేస్తారని ఏపీ డ్రోన్ కార్పొ రేషన్ సీఈవో, ఎండీ ఆళ్ల రవీంద్ర రెడ్డి అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ప్రాడక్ట్ డిజైన్ అండ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 'డ్రోన్ సమ్మేళన్-2022' అనే పేరుతో సమీప ప్రాంతాల్లోని రైతులకు డ్రోన్ల విని యోగం-ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆళ్ల రవీంద్ర రెడ్డి మాట్లా డుతూ దేశంలో డ్రోన్ల వినియోగం రోజురోజుకు పెరుగుతోందన్నారు. అడ్మినిస్ట్రేటివ్, పోలీస్ విభాగం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, మైనింగ్, బీమా, మీడియా వినోదం వంటి అనేక రంగాలలో తక్కువ మంది జనాభాను వినియోగించి అతి తక్కువ ఖర్చుతో పనులను పూర్తిచేయడానికి డ్రోన్లను ఉప యోగిస్తున్నారన్నారు. గత సంవత్సరం నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ డ్రోన్ల వినియోగంపై గల నిబంధనలను కూడా సరళీకరించిందన్నారు. దీని వలన డ్రోన్లను అభివృద్ధి చేయడానికి స్టార్టప్ కంపెనీలు ముందుకు వస్తాయన్నారు. ఇబ్రహీం పట్నంలోని సీడ్ఏపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.పార్థసా రథి మాట్లాడుతూ రైతులు క్రిమి సంహారక మందు లతో పాటు పిచికారీ ఖర్చులను ఆదా చేయడానికి... పంటలో కేవలం తెగులు పట్టిన ప్రదేశాలలో మాత్రమే పిచికారీ చేసే సామర్థ్యాలు కలిగిన డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేసారు. అంతేకా కుండా వైద్యపరమైన ఎమర్జెన్సీ సేవలకు కూడా డ్రోన్లను వినియోగించవచ్చన్నారు. వీటితో పాటు ఏదైనా వస్తువులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తీసుకెళ్లగలిగే సామర్థ్యం కలిగిన డ్రోన్లను కార్గో డెలవరీలుగా వాడుకోవచ్చని అన్నారు. సమీప ప్రాంతాల్లోని రైతులకు అతి తక్కువ ఖర్చుతో డ్రోన్లను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పలు డ్రోన్ల కంపెనీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. అందుకు సంబంధించిన ఒప్పంద పత్రాలను కంపెనీ ప్రతినిధులకు అందజేసారు. ఒప్పందం కుదుర్చున్న కంపెనీలలో విజయవాడలోని ఎక్స్‌పెక్ట్ అగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడలోని ఫాపెల్ డ్రోన్ టెక్ ప్రైవేట్ లిమి టెడ్, ప్యాసింజర్ డ్రోన్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ (పీడీఆర్ఎల్) ఉన్నాయి. అనంతరం డ్రోన్ సమ్మే ళన్-2022కు జాతీయస్థాయిలో హాజరైన కంపెనీ ప్రతినిధులు డ్రోన్ల వినియోగంపై రైతులకు గల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆధునిక కాలంలో ఇంజనీ రింగ్ కళాశాల అధ్యాపకులు టెక్నాలజీని అందిపు చ్చుకుని విద్యార్థులకు అందించాలని కేఎల్ యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి అన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, గుంటూరు సబ్ సెక్షన్‌ల ఆధ్వర్యంలో ఐ ట్రిపుల్ ఈ అంతర్జాతీయ సదస్సును శనివారం ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, గుంటూరు సబ్ సెక్షన్ చైర్‌పర్సన్ డాక్టర్ లలిత, యూనివర్సిటీ పరిశోధన, అభివృద్ధి విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ శరత్ కుమార్ ప్రసంగించారు. ఐ ట్రిపుల్ ఈ కాన్ఫరెన్స్ సాంకేతిక నిర్వహణ కమిటీ చైర్మన్ మైఖేలాంగ్, సలహా బోర్డు సభ్యులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగిం చారు. ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి 25 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 200 మంది అధ్యాపకులు హాజరయ్యారు. ఐ ట్రిపుల్ ఈ అంతర్జాతీయ సంస్థ సెన్సార్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ అనిల్ రాయ్ మాట్లాడుతూ ఒక ఐ ట్రిపుల్ ఈ కాన్ఫరెన్స్‌ను నిర్వహించే సమయంలో ఆర్థిక వ్యవహా రాల నిర్వహణ చాలా ప్రాముఖ్యమని స్పష్టం చేశారు. ఐ ట్రిపుల్ ఈ కాన్ఫరెన్స్ నిర్వహణ సెక్షన్ అధ్యక్షులు డాక్టర్ అమిత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఐ ట్రిపుల్ ఈ హైదరాబాదు సెక్షన్ చైర్మన్ అతుల్ నేగి, సింగ పూర్‌కు చెందిన నాన్యన్ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు ఆరోకియా ఆల్ పేన్స్ ప్రసంగించారు. కార్యక్రమానికి హాజరైన అధ్యాపకుల సందేహాలను నివృత్తి చేశారు.

తాగునీటికి రూ.4.5 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-వెల్దుర్తి : స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం మండల పరిధిలోని సిరిగిరిపాడులో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధికి పాటుపడుతున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ బలపరచి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ప్రజలను కోరారు. గ్రామ ప్రజలు తాగునీటి సమస్యపై శాసనసభ్యుని దృష్టికి తీసుకొని రాగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో జల జీవన్ మిషన్ ద్వారా ఆరు గ్రామాలకు రూ.4.50 కోట్లు తాగునీటి కోసం మంజూరయ్యాయని ఉప్పలపాడు గ్రామానికి రూ.52 లక్షలు, మందాదికి రూ.55 లక్షలు, గుండ్లపాడు గ్రామానికి రూ.54 లక్షలు, వెల్దుర్తికి రూ.67 లక్షలు, సిరిగిరిపాడుకు రూ.90 లక్షలు చొప్పున మంజూరైనట్లు తెలిపారు. త్వరలో టెండర్లను పిలిచి పనులు ప్రారంభిస్తారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత శివరామయ్య, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండ రెడ్డి, జడ్పీటీసీ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి గ్రామ నాయకులు

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని సిరిగిరిపాడు, వెల్దుర్తి గ్రామానికి చెందిన ఇరువురు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఆదిరాల కోటయ్య, కుక్కముడి ఫకీరయ్యలు టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. వీరి చేరికతో రెండు గ్రామాల్లో వైసీపీ బలోపేతం అవుతుందని శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. వీరు పార్టీ సంక్షేమ కార్యక్రమాలను చూసి చేరినట్లు తెలిపారు. వీరి చేరికకు వెల్దుర్తి సర్పంచి నారాయణరెడ్డి సహకరించారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ బహూకరణ

విశాలాంధ్ర-నూజెండ్ల: దాతలు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణమ్మ అన్నారు. గన్నమనేని నారాయణ జ్ఞాపకార్థం రోటరీ క్లబ్ గ్రేటర్ వినుకొండ వారి ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 600నోట్ పుస్తకాలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్‌కు ధీటుగా ఫలితాలు సాధించడం శుభపరిణామం అన్నారు. క్రమశిక్షణతో చదువుకొని రాణించాలని తెలిపారు. రోటరీ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు ఝాన్సీలక్ష్మీబాయ్, ఇందిరాగాంధీ

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మును గోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఝాన్సీలక్ష్మీబాయి, ఇంది రాగాంధీ జయంతులను ఘనంగా జరిపి నివాళులర్పించారు. 1857లోనే బ్రిటిషర్లపై తిరుగుబాటు ప్రకటించి, పుట్టిన గడ్డకు స్వేచ్ఛను ప్రసాదించడం కోసం ఎవరికీ తలవంచని గొప్ప చరిత్ర కలిగిన మహారాణి ఝాన్సీలక్ష్మీబాయి అని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ధైర్యంగా అణు పరీక్షలు జరిపి దేశాన్ని ప్రపంచ అణుశక్తి గల దేశాల సరసన నిలిపారన్నారు. ఈ ఇద్దరు మహిళలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తారని సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు రామమోహన రెడ్డి, ఎన్.హుస్సేన్‌లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్.కె.ఎ సలాలుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: మండలం పరిధిలోని కన్నెగండ్ల, పెదకూరపాడు గ్రామాలకు చెందిన ముస్లిం మైనార్టీ మహిళకు, కన్నెగండ్ల గ్రామానికి చెందిన బీసీ నాయకులు చంద్రశేఖర రావుకు మాగులూరు పౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు అత్తిమల్ల రమేష్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, కొండవీటి ప్రసాద్ తదితరులున్నారు.

సహనం కోల్పోతున్న చంద్రబాబు: మంత్రి

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహనం కోల్పోయి నిరుత్సాహ దిశలో కర్నూలు రోడ్ షో కార్యక్రమంలో మాట్లాడారని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఘాటుగా విమర్శించారు. శనివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నిరుత్సాహంతో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలపై తిట్ల పురాణం ప్రారంభించాడని మంత్రి విమర్శించారు. బాబు మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. టిడిపిది బాదుడు కార్యక్రమం కాదని ఏడుపు కార్యక్రమం అని మంత్రి ఎద్దేవా చేశారు. 2024లో చంద్రబాబు ఇంటికి పోవడం ఖాయమని దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ మరో పార్టీని చూసుకుంటున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలపై చంద్రబాబు విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలంతా రాష్ట్ర వికేంద్రీకరణ పై మొగ్గు చెబుతున్నారని అయితే అమరావతి కూడా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ చంద్రబాబు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలు మెచ్చు కుంటున్నారని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, షకీలా, ఎంపీపీ పగడాల వెంకటరామిరెడ్డి, వైసీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడితో రైతులకు ఎంతో మేలు

విశాలాంధ్ర-ఈపూరు : పశు విజ్ఞాన బడి రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఈపూరు సంచాలకులు పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో రైతు భరోసా కేంద్రంలో శనివారం ఈ కార్యక్రమానికి ఈపూరు సంచాలకులు పి.శ్రీనివాసమూర్తి పాల్గొని మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దీంతోపాటు పశువుల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకుంటోందని ఇప్పటికే ఆర్‌బీకేల పరిధిలో సిబ్బందిని ఏర్పాటు చేసి సేవలను అందిస్తోందని ఆసుపత్రికి రాలేని స్థితిలో ఉండే గ్రామీణ ప్రాంత పశువులకు సైతం మెరుగైన వైద్యసేవందించాలనే లక్ష్యంతో సంచార పశు వైద్యశాలలను అందుబాటులోకి ప్రభుత్వం తెచ్చిందని తాజాగా మరింత భరోసాను కల్పిస్తూ ప్రభుత్వం 'పశువిజ్ఞాన బడి' కార్యక్రమాన్ని అమలు చేస్తూ తద్వారా వేలాది మంది రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించి పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. పాడి పశువుల్లో ఏడాదికి ఒక ఈత ఉండాలని అప్పుడే పాడి పరిశ్రమలో రాణించే అవకాశం ఉంటుందని ఈనిన దూడ కూడా ఆరోగ్యంగా వస్తుందని పాడిపశువులకు సంబంధించి దూడల మరణాలు ఎక్కువగా ఉంటాయని వీటిని తగ్గించేందుకు తీసుకోవాల్సిన సంరక్షణ పద్ధతుల గురించి తెలియజేశారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలో పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహిస్తున్నామని రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధి, పశువులకు సోకే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఆర్‌బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఎందుకంత అసహనం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : చంద్రబాబునాయుడికి అసహనం ఎందుకు గెలవలేమనా...లేక పార్టీ మనుగడ కోల్పోతుందనా అంటూ గురజాల శాసనసభ్యులు కాసుమహేష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తెలుగుదేశంపార్టీని తన చేతిలోకి తీసుకున్న తర్వాత తెలంగాణాలో పార్టీ పరిస్థితి జీరో అయ్యిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా పోటీ చేయలేని పరిస్థితి చంద్రబాబు ఉన్నాడన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పార్టీ బలపడిందో లేక క్షీణించిందో తెలుగుదేశం నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. మేము అధికారంలోకి వస్తే తాటతీస్తాం ...తోలు తీస్తామంటున్న చంద్రబాబు ఇప్పుడు మేము అధికారంలోనే ఉన్నాం మేము తలుచుకుంటే ఏం చేయాలని ప్రశ్నించారు.

ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రతి బాలిక, మహిళ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీని ఆద ర్శంగా తీసుకొని జీవితంలో ముందు ు సాగాలని పల్నాడు జిల్లా మహిళ శిశు సంక్షేమ, ఉపాధి కల్పన అధికారి బి.అరుణ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎర్లపాటి రాధా ఆధ్వర్యంలో జరుగుతున్న 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరుణ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి నాలుగుసార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన ఇందిరాగాంధీ ఇండియా అంటే ఇందిరా అనేలా పరిపాలన కొనసాగించారని అన్నారు. దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై వై.రమాదేవి మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోవడం శోచనీయమన్నారు. ప్రతిఒక్కరూ దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపదలో యాప్‌తో రక్షణ పొందాలని సూచించారు. ఈ సమావేశంలో రత్నాకరం రాము, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి అండగా డిపార్ట్‌మెంట్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు తమ శాఖ అండగా నిలుస్తుందని పల్నాడు జిల్లా ఏఎస్పీ(అడ్మిన్) బిందు మాధవ్ అన్నారు. ఏడాది జూన్ నెలలో గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ మందపాటి ప్రవీణ్ కుమార్ సతీమణి శైలజాకు వితంతు సాయం కింద రూ.50 వేల చెక్కును ఏఎస్పీ బిందు మాధవ్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు టి.మాణిక్యాలరావు, సూపరింటెండెంట్ ఎస్ఎం షఫీ ఉల్లా పాల్గొన్నారు.

పవన కళ్యాణ్‌ను కలిసిన నిశంకర శ్రీనివాస్



విశాలాంధ్ర-వినుకొండ: అధికార వైసీపీ బెదిరింపులకు భయపడకుండా..ఆ పార్టీ ఆరాచకాలను అడ్డుకుంటు.. పార్టీ క్యాడర్‌కి అండగా ఉంటున్న నిశంకర శ్రీనివాస్ పై స్థానిక అధికార పార్టీ నాయకులు కేసులు పెట్టడం సిగ్గుచేటని... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. హైదరాబాద్ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను వినుకొండ నియోజకవర్గ నాయకుడు, జిల్లా కార్యదర్శి నిశంకర శ్రీనివాస్ కలిశారు. ఐదు లక్షల రూపాయలు పార్టీకి విరాళం అందించారు. వినుకొండ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, అధికార పార్టీ చేస్తున్న వికృత చేష్టలు, ఆగడాలను పవన్ కళ్యాణ్‌కి వివరించారు. స్థానిక సిఐ దాడి, తదనంతర పరిస్థితులపై పవన్ కళ్యాణ్ పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కలిసిన విషయాన్ని గుర్తుచేశారు. వినుకొండ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేయాలని, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలని శ్రీనివాస్ కు సూచించారు. వినుకొండ శ్రీనివాస్‌కు అండగా ఉంటానని నాగబాబు అన్నారు. జిల్లా ప్రోగ్రాం సభ్యులు శివాది చిరంజీవి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కందుల వెంకటేష్, పోనపాల వెంకటసర్సయ్య, నిశంకర వెంకట రామారావు ఉన్నారు.

ఛలో ఢిల్లీ-పార్లమెంట్ మార్చ్ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన తలపెట్టిన పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలనీ కోరుతూ శనివారం వినుకొండ పులుపుల వెంకట శివయ్య భవన్ నందు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వల్ల లక్షల సంఖ్యలో గ్రామీణ విద్యార్థులకు విద్యా దూరం అవుతుందని, ఈ విద్యావిధానం పేరుతో విద్యా వ్యవస్థను కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. చరిత్రను వక్రీకరించే విధంగా గాడ్సే గొప్ప దేశ భక్తుడిగా పుస్తకాలలో ముద్రించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలనీ, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పోరాడి దానిని ప్రభుత్వ రంగ సంస్థ గానే కొనసాగించేంత వరకు మా పోరాటం ఆగదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో విద్యార్థి లోకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ప్రత్యేక హెూదాను ప్రకటించకుండా మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నాయకులు అజయ్, బాషా, అంజి, భాస్కర్, ఇమనియులు, మస్తాన్, వెంకటయ్య, మల్లికార్జున్, పవన్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆరో రోజైన శనివారం మహిళా దినోత్సవం జరిగింది. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షురాలు నల్లపాటి భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డా.పి.వి. సుబ్బారావు పాల్గొన్నారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎంత వివక్షత ఉన్నా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని, అనుకున్నది సాధించి చూపాలన్నారు. డాక్టర్ పివి సుబ్బారావు మాట్లాడుతూ బాల్యంలోనే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. తొలుత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, బాలికలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జయలక్ష్మి, బాలసాహితీవేత్త దార్ల బుజ్జిబాబు, ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి నాగుల్ మీరావలి పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన ఇందిరమ్మ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అభివృద్ధి చెందుతున్న దేశాలకు బంగారు భవిష్యత్తు కోసం అవిరళ కృషిచేసిన వ్యక్తి ఇందిరాగాంధీ అని చిలకలూరిపేట రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎం.రాధాకృష్ణ అన్నారు. శనివారం ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ రష్యా రాజధాని అయిన మాస్కో నగరంలో వేలాదిమంది బాలికలకు ఇందిరా ప్రియదర్శిని అని నామకరణం చేశారంటే ఇందిరమ్మ భారత ప్రజలతో పాటు ప్రపంచ ప్రజలను సైతం ఎంతగా ప్రభావితం చేశారో తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు, పీసీసీ కార్యదర్శి గోవింద్ శంకర్ శ్రీనివాసన్, మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామకోటేశ్వరరావు, పలనాడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరామ్ రెడ్డి, నాదెండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుటూరు అనిల్ కుమార్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ కరిమున్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలు హేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచర్ల: కర్నూలు బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై మాజీ సీఎం చంద్ర బాబు చేసిన అనుచిత వ్యాఖ్య లను ప్రభుత్వ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యా లయంలో ఆయన మాట్లాడుతూ మూడు రాజధానుల అంశాన్ని పక్కదారి పట్టిం చేందుకు చంద్రబాబు డ్రామా ఆడుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. ఓర్వలేకనే చంద్రబాబు సీఎంపై బురదజల్లే మాటలు మాట్లాడుతు న్నారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని ఏక వచనంతో దిగజారుడు మాటలు మాట్లాడితే రాష్ట్ర ప్రజలంతా తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-నూజెండ్ల: అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నిర్మించే రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో చేయాలని ఎంపిడివో షేక్ జిలాని భాష అన్నారు. ములకలూరులో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ జిలాని భాష శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం నిదులతో సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సూరాబత్తిన వీరయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మణికంఠ పాల్గొన్నారు.

దిశ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల: సంతగుడిపాడులో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. దిశ చట్టం పై అవగాహన సమావేశం నిర్వహించి చట్టం వలన మహిళలకు, బాలికలకు కలుగు ప్రయోజనాలను గురించి వివరించారు. శాఖా గ్రంథాలయాధికారి వజ్రాల ప్రవీణ్ కుమార్, గ్రామీణ గ్రంథాలయ నిర్వహకులు పచ్చ సత్యనారాయణ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. మార్టూరు మండలం దేగరమూడి గ్రామాల్లో శనివారం గృహ నిర్మాణ లేఅవుట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేగరమూడిలో లేఅవు ట్‌లో మంజూరు చేసిన 26 గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. డ్వాక్రా సంఘాల్లో లేని లబ్ధిదారులను సంఘాల్లో చేర్పి అర్హులైన వారందరికీ బ్యాంక్ రుణాలను ఇప్పించాలని అధికారులకు సూచిం చారు. లేఅవుట్‌లో మూడు రోజుల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ ద్వారా లబ్ధిదారులకు అందించే వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహకారం బాగా ఉందని చెప్పారు. అనంతరం దేగరమూడి గ్రామంలో పేరమ్మ అనే మహిళాకు పి.ఎం.ఇ.ఏ.వై. గ్రామీణ పథకం క్రింద మంజూరు చేసిన గృహ నిర్మాణానికి ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డి.ఇ మురళీ, ఎంపీడీఓ నితిన్, తహసీల్దార్ వెంకట రామి రెడ్డి, కార్యదర్శి లక్ష్మీ పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని గుడిపూడి గ్రామానికి చెందిన యంపరాల శ్రీహరిబాబు గుండె సమస్యతో ఢిల్లీలోని ఆర్.ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. శ్రీహరిబాబు ఇండియన్ ఆర్మీలోని ఏఎంసీ (ఆర్మీ మెడికల్ కోర్)లో 23 ఏళ్ల పాటు సేవలు అందించారు. శ్రీహరిబాబు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. హవల్దార్ పైడీ జయరాం శ్రీహరి మృతదేహాన్ని ఢిల్లీ నుంచి శనివారం ఉదయం స్వగ్రామం తీసుకునిరావటంతో కుటుంబీకులు బంధువులు భోరున విలపించారు. బాపట్ల రూరల్ ఎస్సై శివప్రసాద్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది గ్రామసర్పంచ్ సమక్షంలో గాల్లో మూడు రౌండ్లు కాల్పులతో గాడ్ ఆఫ్ హానర్ జరిపి అంత్యక్రియలు నిర్వహించారు. అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

విద్యార్థులకు కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర - కర్లపాలెం : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ నక్క లలిత కుమారి పాల్గొని గ్రంథాలయ అధికారి టీవీ రమణమ్మ సర్పంచ్ నక్కా లలితకుమారిని దుశాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం డి.మాధవి, కె.విమలేశ్వరీ, ఇందుమతి పాల్గొన్నారు.

గుడ్ సమరిటన్ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తిని ప్రాణాపాయం నుంచి రక్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన గుడ్ సమరిటన్ చట్టంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా శనివారం నో యాక్సిడెంట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన వ్యక్తిని ఆ సంఘటనతో సంబంధం లేకపోయినా, ఏ ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేసే వ్యక్తిని గుడ్ సమరిటన్‌గా పిలుస్తారన్నారు. ఆయన వ్యక్తిగత సమాచారం తెలుపమని పోలీస్ అధికారి, ఆసుపత్రి యాజమన్యం ఒత్తిడి చేయరాదన్నారు. ఆసుపత్రిలో చేర్చుకొనుటకు అవసరమైన ఫారంలు నింపమని గాయపడిన వారి వైద్య ఖర్చులు చెల్లించమని ఒత్తిడి చేయరాదని తెలిపారు. ఆసుపత్రి నుంచి వెంటనే వెళ్లుటకు అభ్యంతరం పెట్టరాదని సూచించారు. గాయపడిన వారిని వెంటనే ఒక గంటలోపు (గోల్డెన్ అవర్‌లో) ఆసుపత్రిలో చేర్చి గాయపడిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన గుడ్ సుమారిటన్‌కు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వ్యక్తుల ప్రాణాలను కాపాడడానికి ప్రజలు ముందుకు రావాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో వాహన వేగాలను నిరోధించడానికి స్పీడ్ బ్రేకర్లు ఇసుకతో నింపిన డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాల వలన గాయపడి మరణించే వారి సంఖ్య గణనీయంగా తగ్గినదన్నారు. వాహనాల వేగాలను నివారించడానికి రేడియం స్టిక్కర్స్ అతికించిన ఇసుకతో నింపిన డ్రమ్స్ జిగ్ జాగ్ విధానంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్వర్టులకు, స్టాపర్స్‌కు రేడియం స్టిక్కర్లు అతికించి వాహన తనిఖీలు నిర్వహించి ఈ చలానాలు విధిస్తున్నట్లు తెలిపారు.

లేఅవుట్‌లో మెరకలకు రూ. 1.50 కోట్లు మంజూరు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలు లేఅవుట్‌లో మెరకల నిమిత్తం రూ. 1.50 కోట్లు నిధులు మంజూరు అయినట్లు ఎంపిపి డి. లలితకుమారి, జడ్‌పిటిసి సభ్యురాలు టి. ఉదయ భాస్కరిలు అన్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామ పంచాయతీ వద్ద శనివారం నిర్వహించిన సభలో పిఎం ఆవాస్ యోజన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. అనంతరం వెల్లటూరు, భట్టిప్రోలు లేఅవుట్లను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరకలతో పాటుగా రోడ్లు లెవలింగ్‌కు రూ. 6 లక్షలతొఎఓ అంచనాలు రూపొందించి అనుమతులకు పంపినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన పథకం ద్వారా గృహ నిర్మాణాలు మంజూరు కాబడిన లబ్ధిదారులు నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎన్. హనుమంతరావు మాట్లాడుతూ పిఎం ఆవాస్‌యోజన పథకం ద్వారా మండలంలో 785 గృహ నిర్మాణాలకు అనుమతులు వచ్చాయన్నారు. మండలంలో 2816 గృహ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వగా 335 నిర్మాణాలు పూర్తి కాబడ్డాయని, 50 నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయన్నారు. లేఅవుట్లలో మౌళిక వసతులు కల్పించి గృహ నిర్మాణాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని హనుమంతరావు తెలిపారు. ఎంపిడిఓ జి. చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్‌లు దారా రవికిరణ్మయి, చౌటూరి లక్ష్మీ, ఎఈలు కె. రామమోహనరావు, కె.ఎస్. రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం మెరుగు

విశాలాంధ్ర - నిజాంపట్నం : పుస్తక పఠనంతో విలువలతో కూడిన విజ్ఞానం వస్తుందని గ్రంథాలయ అధికారి ఎస్.విజయలక్ష్మి అన్నారు.55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నిజాంపట్నం గ్రంథాలయంలో అక్స్ ఫర్డ్ స్కూల్ టీచర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు అని అన్నారు.విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.పుస్తకాలను చదవడం ద్వారా విషయ పరిజ్ఞానం, సమాజం పట్ల సమగ్ర అవగాహనను పెంపొందించుకోవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ షేక్ తాజుద్దీన్ కొల్లిపర నరసింహారావు, కొల్లిపర శ్రీనివాసరావు, అక్స్ ఫర్డ్ స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

విశాలాంధ్ర - కర్లపాలెం : మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎంపీడీవో ఎలీషాబాబు తెలిపారు. మండల సమైక్య నందు శనివారం వీవోఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలీషాబాబు మాట్లాడుతూ మహిళలకు రుణాలు అందించి స్వయంగా ఆర్థికంగా ఎదిగేలా తాపత్రయంపడుతున్నారన్నారు. ఇటీవల బ్యాంక్ మిత్ర పాయింట్ వద్ద మహిళలను మోసగించిన తీరు భాదించిందన్నారు. మహిళా సంఘాలు రికవరీ చెల్లింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏపీఎం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సుస్థిర జీవనోపాధి మెరుగుదల కోసం సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీల కోసం జగనన్న బడుగు వికాసంతో ఎలక్ట్రికల్ ఆటోలు, కార్లు, లారీలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారికి అందిస్తున్నారన్నారు. పి.ఎం.ఎఫ్.ఎం. పారిశ్రామిక డిపార్ట్మెంట్ హార్టికల్చర్ షేర్ నెట్ సబ్సిడీతో రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ క్రాంతిపదం గేదెలు మేకలు గొర్రెలు యూనిట్ ధర రూ. 75 వేలు ప్రొఫైల్‌తో గ్రౌండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వి.ఒ.ఏలు గ్రూపుల వద్ద డబ్బులు అడిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు పూర్ణచంద్రరావు, శివకోటేశ్వరావు, సోమేశ్వరి, ఎంఎస్ఏ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం చందోలు గ్రంథాలయం ఆధ్వర్యంలో చందోలులోని ఎన్.బి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రజలందరూ ఈ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కొడాలి మస్తాన్ రావు పాల్గొన్నారు.

భారతజాతి ఉక్కు మహిళ ఇందిరా...

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : నాలుగు దఫాలుగా భారతదేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఇందిరాగాంధీ 105వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దోనేపూడి దేవరాజు నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పట్నంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నగర్‌లో గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు దేవరాజు మాట్లాడుతూ భారత జాతి యావత్తు ఉక్కు మహిళగా కొనియాడబడిన ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని మహిళలు చైతన్యవంతులు కావలసినదిగా పిలుపునిచ్చారు. అనంతరం ఆసుపత్రిలో, పలు ప్రాంతాల్లో రోగులకు, నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేలం సాగర్, కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్, రవిబాబు, ఐజాక్, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ఆపన్న హస్తం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : అన్నా క్యాంటీన్ ద్వారా ప్రతిరోజు వందలాది మంది నిరుపేదలకు అన్నదానం చేయడం శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక అన్నా క్యాంటీన్‌లో మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ కుమార్తె శాలిని జన్మదినం సందర్భంగా 500 మంది నిరుపేదలకు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రారంభించినటువంటి అన్నా క్యాంటీన్ నిరుపేదల పాలిట అప్పన్న హస్తంగా మారిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ తమ జన్మదిన, ఇతర వేడుకలను అన్నా క్యాంటీన్ ద్వారా నిర్వహించి నిరుపేదలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆరో రోజు శనివారం స్థానిక మాటూరు రామారావు శాఖ గ్రంథాలయ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న బాలికలు, మహిళలు గీచిన రంగవల్లికలు సందేశాత్మకంగా నిలిచి సాహితీ ప్రియులను ఆకట్టుకున్నాయి. విద్యాలయాలు విషయ జ్ఞానాన్ని అందించగా గ్రంథాలయాలు లోక జ్ఞానాన్ని పంచిపెడతాయని సందేశంతో రంగవల్లికను తీర్చిదిద్దారు. బాలికల విభాగంలో కళ్యాణి, డి. మహాలక్ష్మీ, మమత, చరిష్మ, జోత్స్నలు, మహిళల విభాగంలో మానస, నాగలక్ష్మీలు విజేతలుగా నిలిచారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా మెడతాటి భవాని వ్యవహరించారు. దిశ చట్టం, మహిళా సాధికారతపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాకుమారి, ఉపాధ్యాయులు తులసీదేవి, పుస్తక పంపిణీ కేంద్రం నిర్వాహకురాలు నీలా నాగవేణి, తలశిల సత్యవతి, బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు దిగజారి మాట్లాడుతున్నారు..

విశాలాంధ్ర-నరసరావుపేట: తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నడూ లేని విధంగా ఇవాళ తన స్థాయిని దిగజార్చుకొని వీధి రౌడీలా మాట్లాడుతున్నాడని ఎంఎల్ఏ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం "ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఇదేం ఖర్మా" అంటూ చంద్రబాబు తలపెట్టిన కార్యక్రమంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కర్నూలు పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతున్న మాటల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 70 ఏళ్ల వయసున్న వ్యక్తి ఇదే చివరి ఎన్నిక అని రోడ్డు మీదకి వచ్చి ఏడవటం హాస్యాస్పదం అన్నారు. రోజుకో కొత్త డ్రామా ఎత్తుకొని... రక్తి కట్టించడానికి నానా పాట్లు పడుతున్నాడని అన్నారు. కర్నూలు పర్యటనలో అధికార వికేంద్రీకరణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆయన్ను ప్రజలు ప్రశ్నించారని, వాటిపై స్పందించడానికి బదులు ప్రజలపై, ముఖ్యమంత్రిపై మాటల దాడి చేయడం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా వైఎస్సార్సీపీ పార్టీ విజయం సాధిస్తుందని డాక్టర్ గోపిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలి

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ చింతా శివరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరువ చేయాలని అధికారులను కోరారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా వ్యవహరించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు సక్రమంగా పనిచేయడం లేదని పలువురు సర్పంచులు ఆరోపించారు. సమయపాలన పాటించడం లేదని, సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని సభకు వివరించారు. అలాగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులలో కొంతమంది పనులకు రాకపోయినా హాజరు వేయాలని కోరుతున్నారని ఆ శాఖ అధికారి సభాముఖంగా తెలియజేశారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ బొప్పాయి తోటలు సాగు చేసుకోవడానికి ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందని అలాగే సూక్ష్మ సేద్యానికి సన్నకారు రైతులకు రెండున్నర ఎకరాలకు 90శాతం, ఐదు ఎకరాల పైబడిన వారికి 50 శాతం సబ్సిడీపై బిందు సేద్యానికి అనుమతి ఉందన్నారు. ఇదేవిధంగా పలువురు తమ శాఖల పనితీరుపై సభకు వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాలు రూప్లి భాయ్, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, యార్డ్ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, ఎంపీడీవో ప్రసాదరావు, డిప్యూటీ తాసిల్దార్ బ్రహ్మయ్య పలు శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు భూమిపూజ

విశాలాంధ్ర-దుర్గి: ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం క్రింద గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేసుకోవాలని మండల స్పెషలాఫీసర్ గబ్రూనాయక్, తహశీల్దార్ రమేష్ కుమార్, జడ్పీటీసీ ఎస్.యల్లమంద, ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్ లు కోరారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన, వైఎస్సార్ గ్రామీణ పథకం లబ్ధిదారులకు అవగాహన సదస్సు, గ్రౌండింగ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గి, ధర్మవరం గ్రామాల్లో గృహ నిర్మాణాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు శనివారం భూమిపూజ చేశారు. అనంతరం హౌసింగ్ ఎఇ రాణి మాట్లాడుతూ గృహాలు మంజూరైన లబ్ధిదారులకు రూ.1.80లక్షలు వస్తాయని, నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్లు చాట్ల శాంతరమేష్, గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి, ఎంపీడీవో జీఎల్ గుప్తా, ఉన్నం పెద్దబాయి, వర్క్ఇన్స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గీతమ్‌లో మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక మెయిన్ బజార్ లోని గీతమ్ గ్లోబల్ మైండ్స్ పాఠశాల నందు రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ నిర్వహణ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 2022-23 విద్యాసంవత్సరానికి గాను శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్ నందు 4వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షకు హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎస్.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాథ్స్ ఒలంపియాడ్ల వలన విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి, పోటీ తత్వం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా గణిత సమస్యలను సులభంగా పరిష్కరించగల నైపుణ్యాలు అలవడతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టిడ్కో నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణంలోని జగనన్న కాలనీ లోని ఇళ్ళ నిర్మాణ పనులను రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ లోని ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, పేదల కల అయిన సొంత ఇళ్ళు కళ నెరవేర్చిన ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తు చేశారు. సువిశాలమైన సుమారు 130 ఎకరాల్లో 5వేల ఇళ్ల నిర్మాణం జరుగుతున్నాయని అందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు అందజేత

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో శనివారం దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సంక కర్రలు, చెవిటి మిషన్లు ఏడీ జి.అర్చన, వైసీపీ దివ్యాంగుల నాయకుడు చల్లా రామయ్యలు అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కోన రఘుపతి సహకారంతో జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ ఆదేశాలతో గతంలో పెండింగ్‌లో ఉన్న వ్యక్తులకు అందించటం జరిగిందన్నారు. ఇంకా అర్హులైన బాపట్ల నియోజకవర్గంలో వున్న దివ్యాంగులకు త్వరలో జగనన్న ప్రభుత్వం నుంచి క్యాంప్ ఏర్పాటు చేసి పంపిణీ చేస్తామని చల్లా రామయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు రమణయ్య,ఆంజనేయులు, వైసీపీ దివ్యాంగుల నాయకులు గుంజి ఏడుకొండలు, చల్లాపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ యూనివర్సిటీలో బాలోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : డిసెంబర్ 13, 14 తేదీలలో వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం(మొదటి పిల్లల పండుగ) జరుగుతోందని అధ్యక్ష, కార్యదర్శులు వీవీ ప్రసాద్(ప్రిన్సిపల్ నిర్మల కళాశాల మంగళగిరి), కె.శ్రీపతిరాయ్(అసిస్టెంట్ ప్రొఫెసర్ కేఎల్ యూనివర్సిటీ), గాదే సుబ్బారెడ్డి(సీనియర్ జర్నలిస్ట్ ఎంటీఎంసీ, బాలోత్సవం కోశాధికారి) శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని హైస్కూల్లో డిసెంబర్ 2 నుంచి 6 వరకు ఫార్మేట్లో అసెస్మెంట్ పరీక్షలు జరపాలని నిర్ణయించింది. అందువల్ల డిసెంబర్ 6, 7 తేదీలలో జరపాలనుకున్న బాలోత్సవం డిసెంబర్ 13, 14 తేదీలకు మార్చబడిందని తెలిపారు. ఈ మార్పును తాడేపల్లి టౌన్, రూరల్, మంగళగిరి టౌన్, రూరల్, రాజధాని గ్రామాలు, తుళ్లూరు మండలం, దుగ్గిరాల మండలం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గమనించి జయప్రదం చేయాలని కోరారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ : మంత్రి సురేష్

విశాలాంధ్ర-వినుకొండ: పారిశుధ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. వరల్డ్ శానిటేషన్ డే సందర్భంగా శనివారం స్థానిక కారంపూడి రోడ్‌లో రూ.1.20 కోట్లతో నిర్మించిన మల బురద శుద్ధి (ఎఫ్ఎస్‌టిపి) ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రథమంగా వినుకొండలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కృషి అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పంచాయతీలను పట్టణాలను నగరాలను స్వచ్ఛందంగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు పారిశుధ్యంపై పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వచ్ఛతపై పర్యావరణం కాపాడుకునేందుకు అవగాహన కల్పిస్తున్నారని నేడు జీవన విధానాలు మారాయని దానికనుగుణంగా లక్ష జనాభా ఉన్న ప్రాంతంలో ఎఫ్ఎస్‌టిపి ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ శానిటేషన్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని, పల్నాడు జిల్లాలో అలాగే రాష్ట్రవ్యాప్తంగా వినుకొండలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంటు రెండవదని అన్నారు. గ్రామాలలో ఇంకా మరుగుదొడ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.
ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసమే ఆక్రమణలు తొలగిస్తున్నామని దీన్ని మరికొందరు మరో విధంగా ప్రచారం చేయడం విచారకరమన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సీఈవో కిరణ్ ఆర్డీవో శేషరెడ్డి స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సుజాత పాల్, తాసిల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా, వైస్ చైర్మన్ రాజేష్ కన్నా గాబ్రియేలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ అనుబంధ సంఘాలు పాల్గొన్నాయి.

భూ సేకరణపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు: కలక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సంయుక్త కలెక్టరు జి. రాజ కుమారి అధ్యక్షతన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పురోగతిపై సమీక్షా సమావేశము శనివారం జరిగినది. సమావేశంలో అన్ని ప్రాజెక్టుల యొక్క పురోగతిని చర్చించి, సదరు ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయుటకు తగిన సూచనలు జిల్లా సంయుక్త కలెక్టరు జారీ చేయడం జరిగింది. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర రెడ్డి, యన్.హెచ్.ఎ.ఐ, రైల్వే తదితర అధికారులు పాల్గొన్నారు.

దిశ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి: శాఖా గ్రంథాలయములో శనివారం ఇన్చార్జీ గ్రంథాలయ అధికారిణి మాచర్ల మెర్సి ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రధాని ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సచివాలయం మహిళా పోలీసు సుధారాణి మాట్లాడుతూ మహిళలు పై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం దిశ చట్టం తీసుకొచ్చిందని, మహిళా సాధికారత గురించి మహిళలకు అవగాహన కల్పించారు.

విద్యతోనే మహిళా సాధికారత

విశాలాంధ్ర-ఈపూరు: విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని ముప్పాళ్ళ గ్రంథాలయాధికారిని ఎస్.నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు మహిళలకు మహిళ సాధికారతపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముప్పాళ్ళ ప్రభుత్వ వైద్యాధికారి షేక్ షమీమా, జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు సుబ్బాయమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి, చెడుల గురించి వివరించాలన్నారు. ఆపద ఎదురైతే ఎలా ఎదుర్కోవాలి, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అమ్మాయిలు ఏ విషయంలోనూ బలహీనులు కాదని, అన్నిరంగాల్లో రాణించాలని, విద్యార్థులకు తమజీవితంలో జరిగిన సంఘటనలు వివరిస్తూ విద్య యొక్క ప్రాధాన్యాన్ని తెలిపారు. మహిళా సాధికారత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సంపూర్ణ స్వచ్ఛత ర్యాలీ

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో శనివారం సంపూర్ణ స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు మానవహారంగా నిలబడ్డారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధ్దాం-ప్రాణాలు కాపాడుకుందాం, నిర్మించిన మరుగుదొడ్లు ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని విద్యార్థులచే మండల స్పెషాలాఫీసర్ గబ్రూనాయక్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో తహశీల్దార్ జి.రమేష్ కుమార్, జడ్పీటీసీ ఎస్.యల్లమంద, సర్పంచ్. చాట్ల శాంతరమేష్, ఎంపీడీవో జీఎల్ గుప్తా, సెక్రటరీ వై.వెంకటేష్, హౌసింగ్ ఎఇ ఇస్తేర్ రాణి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మకు ఘననివాళి

విశాలాంధ్ర-అమరావతి: మహిళా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన అమరావతిలోని శాఖా గ్రంధాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై వ్యాసరచనలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు అమరావతి శాఖ గ్రంథాలయ ఇన్చార్జి ఎం వెంకాయమ్మ అధ్యక్షత వహించారు. సభా వేదికపై స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారిని పి మాధురి, ఎంఈవో శ్రీనివాసరావు, ఏం రాజు, తలం మీనాక్షి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-శావల్యాపురం: బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన నివారణ కోసం గ్రామ పంచాయతీలలో ప్రజలను చైతన్యం పరచాలని డిఎల్డిఓ వెంకటరెడ్డి అన్నారు. ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పర్యావరణ పరిరక్షణకు ప్రధానం అంటూ స్వచ్ఛ రన్, సంపూర్ణ స్వచ్ఛత కోసం పరుగు పేరుతో మండలంలోని పిచికలపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ తిరివీది శివకుమారిరమణారావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఒక మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. ఇంకా ఎక్కడైనా బహిరంగ మలమూత్ర విసర్జన పరిస్థితులు ఉంటే, వెంటనే వాటిని రూపుమాపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పేరుమీన శీతారామయ్య, ఈఓపిఆర్డి పొట్టిపాలెం సుగుణ, పంచాయితి కార్యదర్శి ముండ్రు మనోహర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీరమహిళ ఝాన్సీ లక్ష్మీబాయి

విశాలాంధ్ర-గుంటూరు : బ్రిటీష్ పాలనకి వ్యతిరేకంగా జరిగిన మొదటి స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిన భారతదేశం గర్వించదగ్గ వీరమహిళ ఝాన్సీ లక్ష్మీబాయి 194వ జయంతిని జనసేన జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మి పోరాట పటిమ అందరికి ఆదర్శనీమని, ఆమె స్ఫూర్తితోనే పవన్ కళ్యాణ్ మహిళల విభాగానికి వీర మహిళా విభాగం అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జ్యోతి, కార్పొరేటర్లు పద్మావతి, లక్ష్మి, అడపా మాణిక్యాలరావు, త్రినాథ్, కొత్రపాటి నాగేశ్వరరావు, మల్లేశ్వరి, ఆసియా, రాజనాల నాగ లక్ష్మి, హరి సుందరి, సరస్వతి, కవిత, అరుణ, జాన్ బీ, రాధికా, జాముని రాణి, అనిత, భాగ్య లక్ష్మి, పద్మావతి, వరలక్ష్మి,నాగ పావని, సుజాత, నెల్లూరి శివరామకృష్ణ, మల్లి, గంగరాజు, దాసరి వెంకటేశ్వరావు, పత్తి భావాన్నారాయణ, గోపిశెట్టి సాయి, తోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకులతో కన్నా సమావేశం

విశాలాంధ్ర-అమరావతి : బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అమరావతి మండల జనసేన నాయకులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసేన నాయకులను కలుపుకుపోవాలని, వారితో కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంధం కోటేశ్వర రావు, మండల అధ్యక్షులు కోలా వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వాక అఖిల్, రాయి సత్యనారాయణ, వాకా వెంకటేశ్వర్లు, గౌరీ, పసుపులేటి రాంబాబు, జానీ, రినేష్, బీజేపీ సీనియర్ నాయకులు టి.ఆంజనేయులు, రెంటాల సాంబయ్య, షేక్ నాగుల్ మీరా, కొటారు కొండలరావు, జి.రత్న కుమారి, పరమేశ్వరరావు, వేపూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు: జగనన్న పేదలందరికీ ఇళ్ళ పథకంలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం దామరపల్లిలోని జగనన్న లే అవుట్ లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిని నగర కమిషనర్ గృహ నిర్మాణ శాఖాధికారులతో కలసి పరిశీలించారు. తొలుత లే అవుట్ లో ఎన్ని ఇళ్లు నిర్మాణాలకు మంజూరు అయింది, నిర్మాణంలో ఉన్న ఇళ్ళ సంఖ్య వాటిలో బిలో బేస్మెంట్ లెవల్, బేస్మెంట్ లెవల్, రూఫ్ లెవల్, ఆర్ సి, పూర్తి అయినవాటి తదితర వివరాలను హౌసింగ్ ఈఈ కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారులు తమ ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి నీటి వసతి, విద్యుచ్ఛక్తి వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, లబ్ధిదారులు త్వరగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి , డిసెంబర్ నాటికి గృహ ప్రవేశాలు చేసేలా చూడాలన్నారు. లే అవుట్ కు వచ్చే ప్రధాన రహదారి, ఇతర ముఖ్యమైన రహదార్లు మరమత్తులు చేపట్టాలని హౌసింగ్ ఈఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఈ.ఈ. శంకరరావు, డి.ఈ.ఈ. హనీఫ్, హౌసింగ్ ఏ.ఈ లు, కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయపురిసౌత్: ఈ నెల 18న మాచర్ల పట్టణంలో జరిగిన సైన్స్ చెకుముకి పోటీలలో స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటి మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డిసెంబర్ 19న గుంటూరులో జరిగే సైన్స్ చెకుముకి పోటీలలో పాఠశాల విద్యార్థినులు పాల్గొంటున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు ఆటల పోటీలలో సత్తా చాటుతున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జట్టులో బత్తుల అనూష,ఎం.లావణ్య, మధుమతి ఉన్నారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం ఉపాధ్యాయినులు సరళ, అనూష అభినందించారు.

గృహాలు త్వరగా నిర్మించుకోవాలి

విశాలాంధ్ర-రెంటచింతల: అర్హులైన పేదలకు ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరు చేసిన గృహాలను తక్షణమే నిర్మించుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ ఉపాధ్యక్షుడు శౌంరి రెడ్డి నర్సిరెడ్డి కోరారు. శనివారం రెంటచింతల, రెంటాల, తుమృకోటలో పలు గృహాలకు భూమి పూజ చేశారు. ప్రభుత్వం 621 మంది లబ్ధిదారులను మండలంలో ఎంపిక చేసిందన్నారు. ఒక్కొక్క గృహానికి రూ. 1.85 లక్షలు కేటాయించింది. డ్వాక్రా మహిళలకు అదనంగా రూ. 35వేలు రుణం ఇస్తారు. 90 రోజులలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి బెన్నీ, ఎంపీపీ చౌడేశ్వరీ, తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ గౌస్యా బేగం, పేరం పెద సీతా రెడ్డి, పేరం చంద్రా రెడ్డి పలువురు అధికారులు నేతలు పాల్గొన్నారు.

వేబ్రిడ్జి నిర్మాణ స్థలంలో మార్కింగ్

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి మార్గంలో కనమర్లపూడి గ్రామం వద్ద ప్రభుత్వం నిర్మించనున్న వేబ్రిడ్జి స్థలంలో శనివారం జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ వరలక్ష్మీ అధ్వర్యంలో గుర్తులు ఏర్పాటు చేసి ముగ్గను పోశారు. ఈసందర్భంగా వరలక్ష్మీ మాట్లాడుతూ రోజుల వ్యవధిలో వేబ్రిడ్జి పనులు ప్రారంభించి, రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఆరై పేరిసోముల నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఇందిరా గాంధీ 106వ జయంతి సభ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమ్వయకర్త చెరుకూరి శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి కొరివి వినయ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రిగా ఇందిరా గాంధీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, భూ సంస్కరణలు, బ్యాంకులు జాతీయకరణ దేశంలో అమలు చేయటం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలు, రైతు శ్రామిక వర్గాలు ప్రగతి పదంలో పయనించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల అధ్యక్షులు షేక్ ఖాజా వలి,బ్లాక్ అధ్యక్షులు వేముల విజయ కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాపోలు శ్రీనివాసరావు, నీలం జక్రయ్య, షేక్ సుభాని, అందుకూరి గాలయ్య కుమార్, సుద్దపల్లి వసంత కుమార్ , దుడ్డు దిబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు మహాసభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: కౌలు రైతులను సాగు రైతుగా గుర్తించి ఈ క్రాఫ్ లో పంట వివరాలు నమోదు చేయాలని పల్నాడు జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు శివరామకృష్ణ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో కౌలు రైతు మహసభలపై శనివారం కరపత్రాలను గ్రామస్థులకు అందజేశారు. ఈ నెల 20, 21, 22వ తేదీల్లో చిలకలూరిపేట లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తృతీయ మహసభలు జరగనున్నారని, మండలంలోని కౌవులు రైతులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ మోహన్ చంద్, భువనగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో వలంటీరు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : ద్విచక్రవాహనాల చోరీ కేసులో వాలంటీరుగా పనిచేస్తున్న వ్యక్తి పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చినఅగ్రహారం గ్రామంలో వాలంటీరు పనిచేస్తున్న ఒక వ్యక్తి ద్విచక్రవాహనాల చోరీ కేసులోగత నాలుగు రోజులుగా దాచేపల్లి పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. అతను ఏఏ కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడో మరెక్కడైనా ఇలాంటి చోరీలకు పాల్పడ్డాడా అనే సమాచారాన్ని పోలీసులు సేకరిస్తున్నారు.

విస్తరణ కొలతలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పట్టణంలోని గుంటూరు బస్టాండ్ నుండి మసీదు కాంప్లెక్స్ వరకు రహదారుల విస్తీర్ణం చేపట్టేందుకు ఆదివారం అధికారులు కొలతలు వేశారు.ఈ సమయంలో కొంత మంది వ్యాపారులు వారి దుకాణాల వద్ద విస్తర్ణకు మార్కింగ్ ఇవ్వరాదంటూ వ్యతిరేకత వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వర్లు, డీఈ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ బొమ్మల సెంటర్, రైల్వే గేట్, వడ్లపల్లి నాగన్న కుంట వివిధ వార్డులులో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడుతూ దేశంలో పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప వ్యక్తి ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శిమాదం శెట్టి, వేదాద్రి, కొత్త లక్ష్మయ్య షేక్ చాంద్ బాషా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జానీ ఖాజావల్లి, తుమ్మలగుంట్ల రామకృష్ణ, గాంధ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను సాగనంపితేనే రాష్ట్రానికి మోక్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ముఖ్యమంత్రి జగన్‌ను సాగనంపితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మోక్షమని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఉద్ఘాటించారు. పెంచిన నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోలు, డీజిల్, పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ, చిలకలూరిపేట రూరల్ మండలంలోని, లింగంగుంట్లలోని పార్టీ సీనియర్ నాయకులు తూబాటి కిషోర్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ దోపిడీ ప్రభుత్వానికి చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వం వల్ల ప్రజలకు బాధలే బాధలని వ్యాఖ్యానించారు. భవిష్య త్తుకు బంగారు బాట వేసుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ అధ్యక్షత వహించారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-మాచర్ల: మానవుని మేధోశక్తిని పెంపొందించుకొనేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని పట్టణ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోలిశెట్టి పుల్లారావు అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మ్యూజికల్ చైర్స్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. పోలిశెట్టి పుల్లారావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చిన్ననాటి నుండి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడం మంచిదన్నారు. క్రీడలు దేహదారుడియం తో పాటు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిఈటి రమేష్, ఉపాధ్యాయులు కిరీటిరెడ్డి, ప్రసాద్, ఎం.వి శ్రీనివాసరావు, ఐవి శ్రీనివాసరావు, షేక్ ఆయేషా సుల్తానా, చైతన్య, ఇంచార్జ్ గ్రంథాలయ అధికారి కె వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ జోసఫ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో శనివారం వరల్డ్ టాయ్ లెట్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు స్వచ్ఛ రన్, అవగాహన ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీని మండల స్పెషల్ ఆఫీసర్ జోసఫ్ కుమార్ ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి బొడ్రాయి సెంటర్ నుండి బోసుబొమ్మ సెంటర్, పోలీస్ స్టేషన్ మీదగా మండల పరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మరుగుదొడ్లు వినియోగం పై అవగాహన సమావేశం జరిగింది. ఎండిఓ కె.మ్యాథ్యూబాబు, ఎస్.ఐ సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి గ్రామకార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామవాలంటీర్లు, గ్రామ సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

మాచర్ల పట్టణ ఎస్ఐగా సౌందర్ రాజన్

విశాలాంధ్ర-మాచర్ల: మాచర్ల పట్టణ ఎస్సైగా సౌందర్ రాజన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. అమరావతి ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై సంధ్యారాణి సత్తెనపల్లికు బదిలీ అయ్యారు. సౌందర్ రాజన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన ట్రాఫిక్ నియంత్రణకై కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే సహించేది లేదన్నారు. చట్టపరమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

విద్యార్థినిలకు రంగవల్లి పోటీలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రత్తిపాడు, శాఖా గ్రంథాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం, అనంతరం 6 నుంచి 10 వ తరగతి విద్యార్థినిలకు రంగవల్లి పోటీలు నిర్వహించరు. ప్రభుత్వా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఇంద్రవతి, అక్షయ విద్యాలయం ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీవల్లి ముఖ్య అతిధులుగా పాల్గొని ఇందిరా గాంధీ చిత్ర పటానికి దండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు.

ఔషధ రంగంలో పరిశోధనలను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మ బుక్స్ సిండికేట్ హైదరాబాద్ వారి సహకారంతో పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ డాక్టర్ ఎస్.మధుసూదనరావులు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, ఫార్మా.డి విద్యార్థులు పుస్తక ప్రదర్శనను సందర్శించి తమకు అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేశారు. అనంతరం జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను, శాస్త్రీయ పత్రికలను క్రమం తప్పకుండా చదువుతూ ఔషధ రంగంలో జరుగుతున్న పరిశోధనల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, గ్రంథాలయ అధికారి జి.సుబ్బారావు, సహచరులు టి.అంబేద్కర్, పి.కన్నమ్మ, పి.రాధాకృష్ణ, ఎం.మారుతీ రాము, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఓట్లు వేయలేదని ప్రజలను తిట్టిన చరిత్ర బాబుది

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: ఓట్లు వేయలేదని ప్రజలను తిట్టిన చరిత్ర చంద్రబాబుదని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. కర్నూలు పర్యటనలో చంద్రబాబు వాటిన బూతుపురాణాన్ని ఎమ్మెల్యే శంకరావు ఒక ప్రకటనలో ఖండించారు. ఓ వైపు ప్రజలను తిడుతూనే చంద్రబాబు.. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడు కర్నూలులో ప్రజలు, పోలీసులు, ప్రజాప్రతినిధులను దిగజారుడు భాషతో తిట్టడం దారుణమన్నారు. ఓటమితో వచ్చిన ఫ్రస్టేషన్‌తో చంద్రబాబు.. ఏం మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ఆయనకే అర్థం కావడంలేదన్నారు. అధికారం దక్కకపోవడంతో నిరాశలో చంద్రబాబు ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు.